# కథావేదిక


**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం**

ఎదిగిన పిల్లలతో తల్లిదండ్రులు స్నేహితుల్లా మెలగాలంటారు. కానీ ఈ సూత్రం పిల్లలకి ముప్ఫై ఏళ్ళు నిండి వాళ్లవైన సంసారాలు ఏర్పడేదాకానే వర్తిస్తుందేమో!ఎందుకంటే ఆ పైన పిల్లలు కన్నవాళ్లని కేవలం ఒకబాధ్యతగా, భారంగా మాత్రమే చూస్తారనే నిజం నా యాభై ఏళ్ల జీవితం నేర్పింది.

అందుకేనేమో నా ముగ్గురు పిల్లలు ఆరుబయట వెన్నెల్లో సమావేశమై నా భవిష్యత్తు గురించి చర్చిస్తూంటే నేను మాత్రం ఒంటరిగా నా గదిలో కూర్చున్నాను. అర్థంకాని కర్మసిద్ధాంతాన్ని పఠిస్తూ ఒంటరిగా ఉండిపోయాను.

కళ్ళు అక్షరాల వెంబడే కదులుతున్నా మనసు, చెవులు పిల్లల సంభాషణ మీదే కేంద్రీకృతమై ఉంది.

"అన్నయ్యా! అమ్మకి ఇంకా ఎనిమిదేళ్ళ సర్వీసు ఉంది. ఎందుకు




వాలంటరీ రిటైర్‌మెంట్ పెట్టనిచ్చావు?'' నా గారాల కూతురు గీత నిలదీస్తోంది.

"అమ్మ ఇంక నేను ఉద్యోగం చేయలేను అంది. నాకూ ఇల్లు పూర్తిచేసుకోవడానికి డబ్బు కావాలి. రిటైరైతే అమ్మ బెనిఫిట్స్ అన్నీ కలిపి ఐదారులక్షలు వస్తాయి. అందుకే ఒప్పుకున్నాను'' కారణం వివరించాడు ప్రభు.

"అంటే మొత్తం డబ్బు నువ్వే తీసుకుంటావా?'' అనుమానం పలికింది గీత ప్రశ్నలో.

"అంతా నేనెలా తీసుకుంటాను. నువ్వూ, రవి ఉన్నారుగా వాటాలకి. కాకపోతే ఇకపై అమ్మ బాధ్యత పంచుకునేది నేనూ, రవే కనుక ఇద్దరం చేరో రెండులక్షలు తీసుకుని నీకో లక్ష ఇస్తాం'' ప్రభు వాటాలని పంచేశాడు.

"అలా చెప్తావేంటి? అమ్మని మీరేం ఊరికే చూసుకుంటారా? నెలనెలా మూడువేల పెన్షన్ మీరే వాడుకుంటారు. మళ్ళీ నాకు పైసా ఇస్తారేంటి?''దెప్పింది గీత.



## ఆదరణ

'మజా', 'గజిని' చిత్రాల్లో నటించి మంచి ఇమేజ్‌ని సొంతం చేసుకున్న అసిన్ ఇప్పుడు స్ట్రయిట్ చిత్రాలతో పాటూ డబ్బింగ్ చిత్రాల్లో కూడి నటించి మెప్పించగలనని నిరూపించింది. బడ్జెట్ తక్కువైనా మంచి కథ, డిఫరెంట్ యాక్షన్ ఉండే చిత్రాలకి తను సై అంటోంది. అన్నట్టు ఆమె అంధానికి కూడా మెరుగులు దిద్దుకుంది. కొత్తదనం ఎక్కడున్నా ప్రేక్షకులు ఆదరిస్తారని ప్రగాఢంగా నమ్మే ఈభామ ఇప్పుడు డీగ్లామరైజ్ ఉన్న పాత్రలైనా తనకు మంచి పేరు తెస్తాయంటోంది. బాలీవుడ్ తారలు కూడా ఈమె చిత్రాలు చూస్తూ బాగా ఇంప్రెస్ అవ్వడం ఆమెని ఎంతో ఆనందానికి గురిచేస్తోంది.




"గీతా! మూర్ఖంగా మాట్లాడకు. అమ్మ వంటిమీద ఏభైకాసుల బంగారం ఉంది. అది నువ్వే తీసుకుంటావు. పెన్షన్ పేరే కానీ అమ్మ అవసరాలు, మందులు, వైద్యం ఇవన్నీ చూసుకుంటే మా చేతి డబ్బులే తిరిగి పడతాయి. ఓ పనిచెయ్యి అమ్మని పూర్తిగా నీ దగ్గరే ఉంచకుని ఆ పెన్షన్ నువ్వే వాడుకో'' రవి సలహా ఇచ్చాడు.

"అమ్మో! మా ఆయన ఒప్పుకోరు. నేను మా అత్తగార్నే వదిలించుకోవాలని చూస్తుంటే ఇదో తలనొప్పా? నాకొద్దుబాబు. కానీ వాటా విషయం మాత్రం మా ఆయనతో మీరే మాట్లాడుకోండి'' గీత బాధ్యత మొగుడి మీద పెట్టి తప్పించుకుంది.

వద్దన్నా నా గుండెల్లో నిట్టూర్పు తన్నుకొచ్చింది. చేతిలో భగవద్గీత మూసేశాను.

అట్టమీద కృష్ణుడు అర్జునుడికి తన విశ్వరూపాన్ని ప్రదర్శిస్తున్నాడు. పుస్తకం టేబుల్ పైన పెట్టి లైట్ ఆర్పి కిటికీ తలుపులు మూసి వచ్చి మంచం మీద నడుం వాల్చాను.

ఎంత వద్దనుకున్నా జీవితకాలపు నా కష్టార్జితం గురించి నా పిల్లలు నన్ను ఏమాత్రం సంప్రదించకుండా నిర్ణయాలు తీసుకోవడం మనసులో ముల్లులా కదులుతోంది.

నా బ్రతుకు ఎప్పుడూ నా అధీనంలో ఉండదా? అనే ప్రశ్న మొలకెత్తి ఏభై ఏళ్ల గడిచిన జీవన చిత్రాన్ని కళ్లముందు ఆవిష్కరించింది.

★ ★ ★

"అమ్మా..అమ్మా'' అరుస్తూ వచ్చిన నేను పెరట్లో పొట్లుపొయ్యి కూరుతున్న అమ్మ దగ్గరకి వెళ్ళి మోకాళ్ల మీద కూర్చుని ఆశగా అడిగాను.

"అమ్మా! పక్కింటి పార్వతికి పండక్కి పట్టుపరికిణీ కొన్నారు. నాక్కూడా కొనమ్మా!'' అమ్మ మాటవరసకైనా అలాగే అనలేదు. పైగా మొహం చిట్లించి చిరాగ్గా చూస్తూ

"జయా! పదేళ్ళు వస్తున్నాయి. ఇంకా బాధ్యత తెలుసుకోకుండా మాట్లాడకు. పట్టుపరికిణీ అంటే మాటలు కాదు. పైగా నీతోపాటు చెల్లెళ్ళు ఇద్దరికి కొనాలి. ఆ డబ్బు పెడితే ఇంట్లో అందరికీ ఏడాదికి సరిపడ బట్టలొస్తాయి. ఆడపిల్లవి. నీ స్వార్థం గురించే కాదు మిగిలిన వాళ్ల గురించి కూడా ఆలోచించడం నేర్చుకో'' అమ్మ నాకు నేర్పిన తొలిబ్రతుకు పాఠం అది.

నా వెనక పుట్టిన వాళ్లని గురించి ఆలోచిస్తూనే పద్దెనిమిదేళ్ళు గడిపేశాను.

★ ★ ★

"మాధవరావు గారు అమ్మాయి వాళ్ళకి నచ్చింది. మీ కట్నం విషయంలో కాస్త వెనక ముందులాడినా నేనెలాగో నచ్చజెప్పి ఒప్పించాను. కనుక మంచిరోజు చూసుకుని ముహూర్తాలు పెట్టుకుంటే ఆషాఢం రాక ముందే ఈ శుభకార్యాన్ని జరిపించి వేయవచ్చు'' హాల్లో నాన్నగారితో అంటున్న పేరయ్య మాటలు నాలో తెలియని గుబులు పుట్టించి అమ్మని లోపలికి పిలిపించాను.

మాటల మధ్యలో పిలిచినందుకు అమ్మ "ఏమిటి?'' విసుగ్గా అడిగింది. నేను దిగజారే ధైర్యాన్ని కూడగట్టుకుని చెప్పాను.

"అమ్మా! నాకు పియుసిలో మంచి మార్కులొచ్చాయి. మా టీచర్లు, స్నేహితులు అంతా మెడిసిన్‌లో చేరి డాక్టర్ చదవమని ప్రోత్సహిస్తున్నారు. నాన్నకి నువ్వయినా చెప్పమ్మా. నాకప్పుడే పెళ్లి వద్దు. చదువుకుంటాను'' నా ఆడమనసు అర్హత లేదని తెలిసీ ఆశపడింది.

అమ్మకళ్ళు ఆశ్చర్యంతో విచ్చుకుని, ఆగ్రహంతో ఎర్రబడ్డాయి. మాటలు తిట్లరూపంలో దూసుకువచ్చాయి.

"ఏమిటీ? పెళ్లివద్దా? ఇంకా చదువుతావా? ఇదంతా నిజంగా చదువు మీదే ప్రేమా? లేక కాలేజీలో ఏవైనా పిచ్చివేషాలేస్తూ చదువువంకతో వెధవ తిరుగుళ్ళు తిరగాలనే ఎత్తా?"

సిగ్గుతో చచ్చిపోవడం అంటే తొలిసారి అర్థం తెలిసింది.

ఏమనాలో తెలియని స్థితిలో పూడుకుపోయే గొంతుతో "అమ్మా!" వేదనగా అన్నాను.

అమ్మ అరుపులకి లోనికి వచ్చిన నాన్న "ఏమయ్యింది?" అయోమయంగా అడిగారు.

"మీ ముద్దుల కూతురుకి పెళ్ళివద్దుట. మీరు ఉన్నదంతా తెగనమ్మి ఆవిడని చదివిస్తే ఈవిడ డాక్టరీ చదివి మనల్ని ఉద్ధరించి అప్పుడు ఈ నడి వయసు మహారాణిని వెతుక్కుంటూ వచ్చే మూడుకాళ్ళ నవమన్మథుడిని పెళ్లాడుతుందిట" పెడసరిగా చెప్పింది.

నాన్న అమ్మని వారించారు. తలవంచుకుని వెక్కుతున్న నా ఎదురుగా వచ్చి చెప్పారు.

"జయా! నీ వెనక ఇంకా ఇద్దరాడపిల్లలున్నారు. తమ్ముడా పసివాడు. నా బాధ్యతల భారాన్ని వాడిమీద మోపడం నాకిష్టం లేదు. అందుకే ఆడపిల్లల పెళ్ళిళ్ళు నేను రిటైరైపోయేలోగానే తీర్చుకోవాలనుకుంటున్నాను.కాస్త నీ సంతోషం గురించే కాదు నిన్ను కన్నవాళ్లకి మానసిక స్వాంతన చేకూర్చేందుకు కూడా ఒక ఆడపిల్లగా ఆలోచించు"

నాన్న అంత ఎమోషనల్‌గా చెప్పాకా, అమ్మ అంత రాద్ధాంతం చేశాకా ఆఫ్ట్రాల్ ఆడపిల్లని తలవంచక ఏం చేస్తాను.

ఆశల్ని అణుచుకుని తాళితో శ్రీరామ్‌కి ఆలినయ్యాను.

మారే ఈ కాలమాన పరిస్థితుల వల్ల ఓ చిన్న కంపెనీలో చిరుద్యోగినయ్యాను.

★ ★ ★

కొత్తకాపురం.

పిల్లలు సంసారంగా మారి రొటీన్‌లైఫ్‌గా పాడబడడానికి పదేళ్లకాలం కదిలిపోయింది.

అన్నాళ్ళు సంపాదన నా భర్త చేతిలోనే పోస్తూ నేను మంచిభార్యగానే ఉన్నాను.

కాకపోతే ఆ తర్వాతే నాలోని ఆడమనసు మరోసారి బంగారం పైన మోజుపడింది.

"నా కొలీగ్ రాణి నల్లపూసలు చేయించుకుంది. రెండువేలు అయ్యిందిట. అంతా ఒకసారే ఇవ్వనక్కర్లేదుట. నాలుగువాయిదాల్లో ఇవ్వొచ్చుట. నేనూ చేయించుకోనా?" భోజనాల దగ్గర శ్రీరామ్‌ని అడిగాను.

నా భర్తలో ఓ మంచి టాలెంట్ ఉంది. దేనిని సూటిగా వ్యతిరేకించరు. కాకపోతే ఎదుటివాళ్ళు నోరు ఎత్తలేనివిధంగా చాలా కన్విన్సింగ్‌గా చెప్తాడు. ఆరోజు అంతే.

"జయా! ఇప్పుడిప్పుడే మా తమ్ముడి చదువు, మా చెల్లాయిల పెళ్ళి లాంటి మన కుటుంబబాధ్యతలు తీరుతున్నాయి. ఇకపై మనం మన గురించి కాదు మనకీ ముగ్గురుపిల్లలున్నారు వాళ్ళ భవిష్యత్తు గురించి ఆలోచించాలి. పొదుపు చెయ్యాలి. రోజుకో ఫ్యాషన్ నగలు వస్తున్నాయి. యాభై వందా పడేసి ఎన్నయినా కొనుక్కోవచ్చు. ఇంకా బంగారం అవసరమంటావా?"

ఆయన హితోపదేశం నాలో నల్లపూసలపై ఆశక్తిని అణిచేసి నా ఆశల్ని నా పిల్లల ఉజ్జ్వల భవిష్యత్తుపై నిలపమని ప్రోత్సహించింది.

దానికితోడు నలభై ఏళ్లకే నాకు లభించిన వైధవ్యం.

ఆనాడు శ్రీరామ్ మరణంతో లభించిన కొద్దిపాటి మొత్తాలు చిన్నా, చితకా అప్పులు తీర్చి ఓ సొంత ఇల్లు ఏర్పాటుచేసుకునేందుకు శ్రీరామ్ మొదలుపెట్టి అర్థాంతరంగా ఆపేసిన ఇంటి నిర్మాణానికి ఖర్చయిపోయింది.

మళ్లీ నా పిల్లల కోసం యధాప్రకారం పాటుపడక తప్పనిస్థితిలో నన్ను నెట్టేశాయి.

అదృష్టవశాత్తూ నా పిల్లలు మంచి పొజిషన్‌లోనే ఉన్నారు. ప్రభు టెలిఫోన్ డిపార్ట్‌మెంట్‌లో ఇంజనీర్.

రవి పెద్ద లిమిటెడ్ కంపెనీలో మేనేజర్.

నాకోడళ్ళు ఉద్యోగాలు చేస్తున్నారు.


గీతకి ఉద్యోగం చెయ్యవలసిన అవసరం లేనిస్థాయిలో ఉన్నారు గీత అత్తింటివాళ్ళు.

అందుకే నాకింత ఉద్యోగం చెయ్యాలనిపించలేదు. ప్రభుని పిలిచి వాలంటరీ తీసుకుంటానని చెప్పేశాను.

## కేశసంరక్షణ ఇలా!

డ్రై హెయిర్ ఉన్న స్త్రీ, పురుషులు సాధ్యమయినంతవరకూ ఆయిల్ తరచుగా రాస్తుండాలి. హెయిర్ డ్రయర్స్ మాత్రం ఉపయోగించకూడదు. అలాగే అధికంగా కెమికల్స్ కలిసిన హెయిర్ ఆయిల్, షాంపూ, హెయిర్‌డైలు వాడకూడదు. తగిన శ్రద్ధ తీసుకోకపోతే డ్రై హెయిర్ చివర్లు చిట్లి శిరోజాల పెరుగుదల క్రమంగా నిలిచిపోతుంది. నాల్గైదు కర్పూరం బిళ్లలు పొడిచేసి కొబ్బరినూనెలో వేయాలి. అలాగే రెండు చెంచాల మెంతి పొడిని కూడా వేసి బాగా కలగలపాలి. ప్రతిరోజు ఈ నూనె తలకు రాసుకుంటే దురద, పేలు, చుండ్రు మొదలగు బాధల నుంచి విముక్తి పొందవచ్చు. వెంట్రుకలు నుదురుకప్పి వేసే విధంగా పెరిగాయా? ఆ వెంట్రుకలను తొలగించి జుట్టుపైకి దువ్వుకొని జడ వేసుకున్నట్లయితే నుదురు విశాలంగా కనిపించి ముఖానికి వింత శోభను కలుగజేస్తుంది. శీకాకాయ లేదా కుంకుడుకాయ పొడిలో మందారపువ్వులు గానీ, మెత్తగా రుబ్బిన మందార ఆకులను గానీ వేసి ఒక గ్లాసు నీరు పోయాలి. బాగా నానిన తర్వాత తలస్నానం చేస్తే వెంట్రుకలు మృదువుగా, పట్టులా, మెరుపులీనుతూ ఉంటాయి. చుండ్రు బాధిస్తుంటే హాట్ ఆయిల్ మసాజ్ చక్కని ఫలితాన్ని ప్రసాదిస్తుంది. రాత్రి పరుండబోయేముందు గోరువెచ్చని ఆయిల్‌ను మాడుకు అంటే విధంగా బాగా మర్దనా చేయాలి. ఉదయం నిద్రలేవగానే వెనిగర్, నిమ్మరసం రెండింట ఒకవంతు నిష్పత్తిలో కలిపి తలకు బాగా పట్టించి అరగంట తర్వాత ఎగ్‌షాంపుతో స్నానం చేస్తే సరి. ఈ విధంగా వారానికి రెండుసార్లు చేస్తే చుండ్రును నిర్మూలించవచ్చు.

-ఎ.సువర్చల



ఆనాడు ప్రభు "నీ ఇష్టం అమ్మా!" అని వెంటనే అంగీకరిస్తే కన్నతల్లిగా అది నా మీద గౌరవం అనుకుని భ్రమపడ్డానే గానీ ఇదిగో ఈరోజు నా పిల్లల సంభాషణ వింటుంటే తెలిసింది.

అదంతా వచ్చే డబ్బు పంచుకోవడానికి చేసుకునే ఏర్పాట్లని అర్థమయ్యింది.

వద్దనుకున్నా కళ్ళు చెమరుస్తున్నాయి. పదేళ్ళ వయసులో పిల్లలని సమానంగా చూడాలనుకున్న నా తల్లిది, తను ఉద్యోగస్తుడిగా ఉండగానే ఆడపిల్లలకి పెళ్ళిళ్ళు చేసి బాధ్యత తీర్చుకోవాలనుకున్న నా తండ్రిది, పిల్లల బాధ్యత, కుటుంబ బాధ్యత ముఖ్యమనుకున్న నా భర్తది, తల్లి కష్టార్జితంపై తమకి అధికారం ఉందనుకునే నా పిల్లలదీ...బహుశా ఈలోకం దృష్టిలో నా వాళ్ళ అందరిదీ న్యాయమైన కోరికలే.


కానీ నాకొక్కటే సందేహం.

మరి నా ఉనికి మాటేమిటి?

## లైఫ్‌స్టయిల్



కొంతమంది సీనియర్ నటులు సాదాసీదాగా అన్పించే సినిమాల్లో నటించడానికి సై అంటుంటారు. కారణం వారికే తెలియాలి. ఇంతకూ ఈ ఇంట్రడక్షన్ ఎందుకంటే కాజోల్ ఇప్పుడు 'ఫనా' చిత్రంలో అమీర్‌ఖాన్ సరసన నటిస్తోంది. 'ఈ చిత్రానికి సంబంధించిన స్క్రిప్ట్ చదివాను. అమీర్‌తో కలిసి నటించడం నాకిష్టమే. సినిమా హిట్ అవుతుంది' అంటోంది కాజోల్. ఇదిలా ఉంటే కూతురు నైసా బాగుందని, తనని చూసుకుంటూనే సినిమా పూర్తిచేస్తానంటోంది కాజోల్. మొత్తానికి కాజోల్ లైఫ్‌స్టయిల్ మారిందన్నమాట.



నాకోసం నాదైన సంతోషాన్ని అణువంతైనా పొందలేనప్పుడు నా బ్రతుకుకు విలువేమిటి?

ఇలాంటి ఎన్నో సందేశాలు నా మనసును దొలుస్తూ నన్ను మనశ్శాంతికి దూరం చెయ్యసాగాయి.

కొన్నిరోజుల మానసిక సంఘర్షణ నా మనసుకి ఓ ఉపశమన మార్గాన్ని సూచించింది.

దానిని అమలుచెయ్యడానికి తగిన ఏర్పాట్లు చేసుకోవాలని స్థిరమైన నిర్ణయాన్ని తీసుకుంటూ నిద్రకు ఆహ్వానం పలికాను.

★ ★ ★

దాదాపు రెండునెలల తర్వాత...

వేగంగా వెళ్తున్న చార్మినార్ ఎక్స్‌ప్రెస్‌లో అంతకుమించిన వేగంతో పయనిస్తున్న ఆలోచనలతో ప్రయాణిస్తూ నా సీటులో వెనక్కి వాలి కళ్ళు మూసుకున్నాను.

ఎంతవద్దనుకున్నా పిల్లలు కళ్ళముందు కదులుతున్నారు. వాళ్లతో పాటు నేను రాసిన ఉత్తరం కూడా నా కళ్ళ ముందు కదిలింది.

"ప్రభూ, రవి, గీతలకి...

మీ అమ్మ దీవించి రాయునది. నేను ఇలా మీకు మాట మాత్రమైనా చెప్పకుండా వెళ్లిపోవడం మీకు బాధని, ఆగ్రహాన్ని కలిగిస్తే అమ్మని క్షమించండి. మనిషి తన వాళ్లకోసం, కుటుంబం కోసం ఏదైనా త్యాగం చెయ్యొచ్చు.

కానీ తనదైన జీవతాన్ని బ్రతుకును కోల్పోయేంతగా త్యాగం చెయ్యకూడదుట. ప్చ్! ఈ నిజం నాకు మూడొంతుల జీవితం అయిపోయాకా ఈనాడు తెలిసి వచ్చింది.

చిన్నతనం నుంచి నా కన్నవాళ్ళకోసం, మీ తండ్రి బాధ్యతలు నెరవేర్చడం కోసం మీ భవిష్యత్తుకోసం నా ఇష్టాలు, సరదాలు, ఆశలు అన్నీ వదులుకున్నాను. ఈనాడు మీరు మంచి స్థితిలో ఉన్నారు. ఆర్థికంగా, సామాజికంగా నా అవసరం మీకు లేదు. అందుకే మిగిలిన నా ఈ కాస్త జీవితాన్నయినా నాకు నచ్చినరీతిలో అనుభవించాలని నిర్ణయించుకున్నాను. అలాగని ఇప్పుడు ఖరీదైన చీరలు, నగలు వేసుకు తిరగాలని నేను కోరుకోవడం లేదు.

అదృష్టవశాత్తూ నాకు ఆరోగ్యం ఉంది. ముప్పై ఏళ్ళ ఉద్యోగం ఇచ్చిన పైకం ఉంది. ముందు సువిశాల భారతంలోని పుణ్యక్షేత్రాలను, సుందర ప్రదేశాలనూ చూస్తాను. ఎక్కడ మనసుకు ప్రశాంతత దొరికితే అక్కడ మజిలీ చేస్తాను.

మనసు మంచి అన్న పనిని స్వేచ్ఛగా చేస్తాను. తిరగడం కూడా విసుగేస్తే ఏ వృద్ధాశ్రమంలోనో చేరిపోతాను. ఇది మీరు పిల్లలుగా నన్ను ఆదరించరనో, నా డబ్బు నా ఇష్టం అనే పొగరుతోనో తీసుకున్న నిర్ణయం కాదు.

ఎందుకో ఈమధ్య నాదైన జీవితాన్ని, బ్రతుకుని కొన్నిరోజులైనా సంతృప్తికరంగా జీవించాలనే తపన నన్ను నిలవనీయడం లేదు. కానీ నేనూ మామూలు మనిషినే కదా! మీమీద పిల్లల మీదా మమకారాన్ని చంపుకోలేను.

ఏదోరోజు మళ్ళీ మనసు మీ మీదకి మళ్ళి నేను మీదగ్గరకి వచ్చేయవచ్చు. ఆరోజు అమ్మని అహంకారిగా ద్వేషించరని, ఆదరిస్తారని ఆశిస్తున్నాను. ఎక్కడ ఉన్నా మీ మేలుకోరే మీ..

-అమ్మ"

మనసు కరిగి మౌనంగా కన్నీటిచుక్క నా చెంపపైకి జారింది.

★